

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పార్టీల నజర్
- తొలి టార్గెట్ పటాన్‌చెరు ఎమ్మెల్యే
- మైనింగ్, ఈడీ దాడులతో ఉక్కిరిబిక్కిరి
- ఎటూ తెల్చుకోలేక సతమతం
- ఆలోచనలో మహిపాల్‌రెడ్డితోపాటు పలువురు శాసనసభ్యులు

కాషాయమా? కాంగ్రెస్సా?

పదేళ్లుగా తిరుగులేని పెత్తనం చెలాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పరిస్థితి దిక్కుతోచకున్నది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ వేగవంతం చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎలాగైనా పార్టీలో చేర్చుకోవాలనే లక్ష్యంతో పావులు కదుపుతున్నది. అన్ని వైపుల నుంచి ఒత్తిడి పెంచుతున్నది. మరో వైపు కేంద్రంలో మరోసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పడడంతో ఆ పార్టీ కూడా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకోవడంపై దృష్టిపెట్టింది. వివిధ వ్యాపారాల్లో నిమగ్నమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు పార్టీ మారక తప్పని పరిస్థితి నెలకొన్నది.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి, జూన్ 24

ఎమ్మెల్యే మైనింగ్‌పై విచారణ

పటాన్‌చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే జి.మహిపాల్‌రెడ్డిని కాంగ్రెస్, బీజేపీలు టార్గెట్ చేశాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే సోదరుల మైనింగ్, ఇసుక దందాలపై విచారణ జరిగింది. మైనింగ్‌లో అక్రమాలకు పాల్పడ్డారంటూ మైనింగ్ శాఖ ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్‌రెడ్డిని అరెస్టుచేసిన విషయం తెలిసిందే.

ఇక పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఈడీ షాక్ ఇచ్చింది. మైనింగ్ దందాలో సుమారు రూ.300 కోట్ల అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడీ మహిపాల్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల ఇళ్లలో సోదాలు నిర్వహించింది. ఇలా పోటాపోటీగా దాడులు, సోదాలు, అరెస్టులు జరగడంతో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఆలోచనలో పడ్డట్టు ఆయన సన్నిహితులు పేర్కొంటున్నారు.

వివరణ ఇచ్చినా..

ఈడీ సోదాల అనంతరం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ మారాలని ఒత్తిడి చేయడం కోసమే బీజేపీ, కాంగ్రెస్‌లు తనపై దర్యాప్తు పేరిట వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తనకు పార్టీ మారే ఆలోచన లేదని వివరించారు. అయినా, దాడులు జరిగినప్పటి నుంచి ఆయన రాజకీయాల్లో, బీఆర్ఎస్ కార్యక్రమాలలో హుషారుగా పాల్గొనడం లేదు. రైతులకు మద్దతుగా ఇటీవల బీఆర్ఎస్ నియోజక కేంద్రాల్లో నిర్వహించిన ఆందోళనలో మహిపాల్‌రెడ్డి పాల్గొనలేదు. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కొద్దిరోజుల్లోనే తన రాజకీయ భవిష్యత్‌పై నిర్ణయం తీసుకుంటారని ఆయన సన్నిహితులు అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బీఆర్ఎస్‌ను వీడి, కాంగ్రెస్‌లో చేరడమే సరైన నిర్ణయమని ఆయన అనుచరులు ఎమ్మెల్యేను కోరుతున్నట్టు తెలిసింది. అయితే, మహిపాల్‌రెడ్డి ఎటువంటి నిర్ణయం తీసుకుంటారోనన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో నెలకొన్నది.

కేపీఆర్ దారి ఎటో?

దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కూడా జోరుగా ప్రచారం జరుగుతున్నది. ఆయన వ్యాపార వివరాలు ఇప్పటికే ప్రభుత్వవర్గాల వద్ద ఉన్నట్టు సమాచారం ఉంది. మరోవైపు ఆయనకు కాంగ్రెస్ ప్రభుత్వంలోని కొందరు పెద్దలతో సన్నిహిత సంబంధాలుండటం కలిసొచ్చే అంశం. అందుకే రాష్ట్రంలో వేగంగా మారుతున్న పరిణామాలను బట్టి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి కూడా రాజకీయ నిర్ణయం తీసుకొనే అవకాశాలు లేకపోలేదని బీఆర్ఎస్‌లోని ఆయన అనుచరవర్గాలు భావిస్తున్నాయి.

అందరి కన్నా ముందే...

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అందరికన్నా ముందే ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి అభినందించడం అప్పట్లో రాష్ట్రస్థాయిలో పెద్ద దుమారమే చెలరేగింది. అలా ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యేలలో జి.మహిపాల్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, వి.సునీతారెడ్డి, కె.మాణిక్‌రావులు ఉన్నారు. అప్పటి నుంచే వీరు ఎప్పుడైనా కాంగ్రెస్‌లో చేరుతారేమోనన్న ఆందోళనలో బీఆర్ఎస్ నాయకత్వం ఉన్నది. నియోజకవర్గాలలో అభివృద్ధి పనులు జరగాలన్నా, వాటికి నిధుల మంజూరు కావాలన్నా ప్రభుత్వ పెద్దలతో సత్సంబంధాలు ఉండటం ఎమ్మెల్యేలకు అవసరం. ఆ అవసరాన్ని దృష్టిలో పెట్టుకొనే కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారాలని భావిస్తున్నట్టు సమాచారం.

ఒకవేళ కాంగ్రెస్‌లో చేరకపోతే విచారణల పేరిట ప్రభుత్వం వేధించే అవకాశాలు లేకపోలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనుచరులు అనుమానిస్తున్నారు. మరోవైపు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డవారిపై ఈడీ దృష్టిసారిస్తుందని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలవరం కలిగిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితులను ఎదుర్కొని రాజకీయాలలో కొనసాగాలంటే కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలలో చేరడం ఒక్కటే మార్గంగా కనిపిస్తున్నదని ఆయా ఎమ్మెల్యేల అనుచరులు అభిప్రాయపడుతున్నారు.



పాన్‌చెరువు కబ్జాపై
అధికారుల ఆరా

- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నారాయణరావుపేట, జూన్ 24 : ఆంధ్రజ్యోతి పత్రికలో సోమవారం ప్రచురితమైన "కబ్జాకోరల్లో పాన్‌చెరువు" కథనానికి అధికారులు స్పందించారు. చెరువు కబ్జాపై పోలీసు ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఈ మేరకు అధికారులు సోమవారం చెరువును పరిశీలించారు. గోపులాపూర్ పరిధిలోని పాన్‌చెరువు, ఎర్రకుంట శిఖం పక్కన ఎంత మంది రైతుల భూములు ఉన్నాయి అనే వివరాలను సేకరించారు. శిఖం భూముల్లో, ఎఫ్‌టీఎల్ పరిధిలో ఇరిగేషన్ అధికారుల అండదండలతోనే యథేచ్ఛగా పనులు సాగిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. 'ఆంధ్రజ్యోతి'తో ప్రచురితమైన చెరువుల కబ్జా కథనంపై రైతులు, ప్రజలు చర్చించుకున్నారు. ఉన్నతాధికారులు దృష్టిసారించి చెరువులను కాపాడాలని ఈ సందర్భంగా వారు కోరారు.

ఉపాధ్యాయుడి నుంచి
విద్యాశాఖ డైరెక్టర్‌గా

- జగదేవ్‌పూర్‌కు చెందిన వెంకటనర్సింహారెడ్డి నియామకం

జగదేవ్‌పూర్, జూన్ 24: జగదేవ్‌పూర్‌కు చెందిన ఇట్టిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల విద్యాశాఖ డైరెక్టర్‌గా నియామకమయ్యారు. జగదేవ్‌పూర్‌కు చెందిన ఆయన ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. 1989లో స్కూల్ అసిస్టెంట్(మ్యాథ్స్) గా ఎంపికై జడ్పీహెచ్ఎస్ అహ్మదీపూర్, మునిగడప, జగదేవ్‌పూర్ పాఠశాలల్లో విధులు నిర్వహించారు. అనంతరం 1997లో గ్రూప్-1కు ఎంపికై వివిధ హోదాల్లో పనిచేశారు. 2017లో ఐఏఎస్‌గా నియామకమయ్యారు. తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల సంస్థ (టీఎస్ఐఐసీ) ఎండీగా, అలాగే మూడునెలలుగా ట్రిబ్యూనల్ వెల్ఫేర్ డైరెక్టర్‌గా పనిచేశారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఐఏఎస్‌ల బదిలీలో భాగంగా నర్సింహారెడ్డిని విద్యాశాఖ డైరెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యాశాఖ డైరెక్టర్‌గా నియామకం కావడంతో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు శశిధర్‌శర్మ, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, ఎంపీపీ బాలేశంగౌడ్‌తో పాటు మండల ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు హర్షం వ్యక్తం చేశారు.


వెంకటనర్సింహారెడ్డి


సిద్దిపేటలోని జీజీహెచ్ ఎదుట నిరసన తెలుపుతున్న జూనియర్ డాక్టర్లు

డిమాండ్లు పరిష్కరించే వరకు
సమ్మె విరమించం

- సిద్దిపేట జీజీహెచ్ అనుబంధ మెడికల్ కళాశాల జూనియర్ డాక్టర్లు
- విధులు బహిష్కరించి ఆసుపత్రి ఎదుట నిరసన

సిద్దిపేట టౌన్, జూన్ 24 : తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె విరమించబోమని సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) అనుబంధ మెడికల్ కళాశాల జూనియర్ వైద్యులు స్పష్టం చేశారు. సోమవారం సిద్దిపేటలోని జీజీహెచ్ ఎదుట దాదాపు 250 మంది జూనియర్ డాక్టర్లు తమ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు జూనియర్ డాక్టర్లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా సిద్దిపేటలోనూ సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు కలగకుండా జూనియర్ వైద్యులు అత్యవసర సేవలు (ఐసీయూ, లేబర్ రూంలు, క్యాజువాలిటీ మొదలైనవి) అందించామన్నారు. జూడాలకు స్టైపెండ్‌ల క్రమబద్ధీకరణకు గ్రీన్ ఛానెల్ (బడ్జెట్ రిలాక్సేషన్) ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ జారీ చేసిన ఉత్తర్వులు అమలుపరచాలని, హౌస్ సర్జన్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, సీనియర్ రెసిడెంట్ల స్టైపెండ్‌లను ప్రతీ నెలా 10లోగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్ కొత్త భవనానికి ప్రభుత్వం వెంటనే శంకుస్థాపన చేయాలని డిమాండ్ చేశారు. వివిధ వైద్య కళాశాలల్లో భద్రతా సమస్యలు, అనేక వైద్య కళాశాల ఆసుపత్రులకు ఇప్పటికీ పోలీసు ఔట్‌పోస్టులు లేవని, గతంలోనూ వైద్యులపై పదేపదే దాడులకు పాల్పడిన సంఘటనల కారణంగా పోలీసు సిబ్బందిని కేటాయించాలని కోరారు. ప్రభుత్వాసుపత్రిలో ప్రాథమిక పరిశోధనలు, మందులు లేకపోవడం కారణంగా, వైద్యులు రోగికి సరైన సంరక్షణ అందించలేకపోతున్నారని పేర్కొన్నారు. పాతమెడికల్ కళాశాలల్లో హాస్టల్ భవనాల నిర్మాణం అవసరమన్నారు. కళాశాలల్లో విద్యార్థులకు లైబ్రరీల కొరత ఉందని, ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్లకు గదులు లేవని, వాష్‌రూమ్‌లు, తాగునీరు, నాణ్యమైన ఆహారం సౌకర్యం లేదని సమస్యలను ఎత్తిచూపారు. జూనియర్ డాక్టర్లకు బస్సు సౌకర్యం కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జూనియర్ డాక్టర్లు ప్రత్యూష్, పల్లవి, మనోహర్, హేమంత్, శ్రీనివాస్, నితీష్, గోపీనాథ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మేళా.. భళా..!

- మెగా జాబ్‌మేళాకు అనూహ్య స్పందన
- 8 వేల మంది నిరుద్యోగుల రాక..
- 1,310 మందికి అప్పటికప్పుడు ఆర్డర్లు
- నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తా : మంత్రి పొన్నం

హుస్నాబాద్, జూన్ 24: హుస్నాబాద్‌లోని తిరుమల గార్డెన్‌లో సోమవారం యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాలో యువోత్సాహం కనిపించింది. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చిన నిరుద్యోగులతో జాబ్‌మేళాకు అనూహ్య స్పందన లభించింది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ మేళాను మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ మనుచౌదరి ప్రారంభించారు. 60కి పైగా జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ఈ జాబ్‌మేళాలో పాల్గొన్నాయి. దాదాపు 8795 మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇందులో 1310 నిరుద్యోగులకు అప్పటికప్పుడు ఆర్డర్‌కాపీలను ఇచ్చారు. మరో 3,887 మంది నిరుద్యోగులను ఎంపిక చేసి త్వరలో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలిస్తామని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 5,225 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయని నిర్వాహకులు చెప్పారు. ఇక వచ్చిన అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. అలాగే భోజనం కూడా ఏర్పాటు చేశారు.


నిరుద్యోగులతో కిక్కిరిసిన ప్రాంగణం

మండలాల వారీగా ఏర్పాటుకు కృషి

తన నియోజకవర్గంలోని యువతీ, యువకులకు ఉపాధి అవకాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ జాబ్‌మేళాలో దాదాపు 5వేల మందికి పైగానే ఉద్యోగాలు వచ్చాయని వెల్లడించారు. మండలాల వారీగా కూడా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. హుస్నాబాద్ ప్రాంతంలోని నిరుద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలని కంపెనీల ప్రతినిధులను కోరారు. కార్యక్రమంలో కలెక్టర్ మనుచౌదరి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి ప్రభాకర్

మేళాకు హాజరైన నిరుద్యోగులు



ఉద్యోగాల కోసం పేర్లు నమోదు చేసుకుంటున్న నిరుద్యోగులు

జాబ్‌మేళాతో ఉద్యోగం వచ్చింది
- రాగిటి గణేష్, నాగసముద్రాల



హుస్నాబాద్‌లో నిర్వహించిన జాబ్‌మేళాలో నాకు ఉద్యోగం వచ్చింది. హైదరాబాద్ కేపీఆర్ డెవలపర్స్‌లో రూ.15వేల వేతనంతో ఉద్యోగం కల్పించారు. ఈ జాబ్‌మేళాను ఏర్పాటు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు

మంత్రికి కృతజ్ఞతలు
- శ్రీకావ్య హుస్నాబాద్



నేను ఎంఫార్మసీ పూర్తిచేశాను. హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన జాబ్‌మేళాలో అపోలో ఫార్మసీలో రూ.25వేల వేతనంతో ఉద్యోగం వచ్చింది. చాలా సంతోషంగా ఉంది. ఉద్యోగ అవకాశం కల్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కృతజ్ఞతలు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరుతున్నా.


జాబ్‌మేళాలో ఆర్డర్‌కాపీలు పొందిన నిరుద్యోగులతో మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ మనుచౌదరి

విదేశీ ఉద్యోగాల కోసం 300 దరఖాస్తులు



విదేశాల్లో ఉద్యోగాల కోసం దాదాపు 300 మంది ఈ జాబ్‌మేళాలో దరఖాస్తు చేసుకున్నారని తెలంగాణ ఓవర్‌సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కం) నిర్వాహకులు రాఘవేంద్ర తెలిపారు. 20 దేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇక్కడ రెజ్యూమ్ ఇచ్చిన తర్వాత ఎంపిక చేసి ఆన్‌లైన్ ఇంటర్వ్యూ చేస్తామని, అందులో ఎంపికైన వారి అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు ఉంటాయని చెప్పారు.


చిన్నపిల్లలతో జాబ్‌మేళాకు వచ్చిన మహిళ

ఇంటర్ సప్లమెంటరీ ఫలితాల్లో
బాలికలదే హవా

- ప్రథమ సంవత్సరంలో 57 శాతం, ద్వితీయ సంవత్సరంలో 48 శాతం ఉత్తీర్ణత

సిద్దిపేట క్రైం, జూన్ 24 : జిల్లాలో ఇంటర్ సప్లమెంటరీ ఫలితాలలో ఫస్టియర్‌లో 57 శాతం, సెకండియర్‌లో 48 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఫస్టియర్‌లో 4622 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 2649 మంది(57శాతం) ఉత్తీర్ణులయ్యారు. అందులో 2,169 మంది బాలురు పరీక్ష రాయగా 1111 మంది (51శాతం) ఉత్తీర్ణత సాధించారు. 2,453 మంది బాలికలు పరీక్ష రాయగా 1538 మంది (63శాతం) ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ ఫలితాలలో మొత్తం 2,967 మంది పరీక్ష రాయగా 1,438 మంది (48శాతం) ఉత్తీర్ణత సాధించారు. 1694 మంది బాలురు పరీక్ష రాయగా 807 మంది (48శాతం), 1273 మంది బాలికలు పరీక్ష రాయగా 631 మంది (50శాతం) పాస్ అయ్యారు. మొత్తంగా బాలురుతో పోలిస్తే బాలికలే అధికశాతం ఉత్తీర్ణత సాధించారు.

ప్రజావాణి గొప్ప కార్యక్రమం

- అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

సిద్దిపేటఅగ్రికల్చర్, జూన్ 24: ప్రజా సమస్యలు వినేందుకు ప్రజావాణి గొప్పకార్యక్రమమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగ్రవాల్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రజావాణి నిర్వహించారు. భూసంబంధిత, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, ఆసరా పింఛన్లు, ఇతరత్రా కలిపి మొత్తం 71 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్వో నాగరాజమ్మ, డీఆర్డీఏ పీడీ జయదేవ్ ఆర్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.


వినతులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

పరిహారం ఇవ్వండి

మల్లన్న సాగర్ ముంపు గ్రామంలో కోల్పోయిన లావణీ పట్టా భూమి పరిహారం ఇవ్వాలని పల్లెపహాడ్‌కు చెందిన పలువురు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ భూమిని ఎమ్మార్వో సైతం పంచనామా చేశారని, ఇంత వరకు తమకు పరిహారం అందలేదన్నారు. తక్షణమే పరిహారం అందించాలని కోరారు. అలాగే 663 ,143 సర్వే నెంబర్లలో జిల్లా కలెక్టరేట్, కమిషనరేట్ నిర్మాణ కోసం తమ భూమి తీసుకున్నారని, ఇంత వరకు పరిహారం అందలేదని వెంటనే పరిహారం అందించాలని దుద్దెడ, రాంపల్లికి చెందిన నిర్వాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

మహిళలు
అన్ని రంగాల్లో ముందుండాలి : సీపీ

సిద్దిపేట క్రైం, జూన్ 24 : మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ బి.అనురాధ సూచించారు. మహిళా పోలీస్ స్టేషన్, భరోసా సెంటర్, స్నేహిత కౌన్సెలింగ్‌కు వచ్చిన బాధితులకు, నిరుద్యోగులైన మహిళలకు, నాబార్డు ద్వారా ఉచితంగా టైలరింగ్, బ్యూటీషన్, కంప్యూటర్ ఆపరేటింగ్ ఉచిత శిక్షణపై మహిళలతో కమిషనర్ కార్యాలయంలో సీపీ అవగాహన కల్పించి మాట్లాడారు. ముందుకు వచ్చిన మహిళలకు త్వరలో శిక్షణ ఇప్పించడానికి ఏర్పాట్లు చేస్తామన్నారు. శిక్షణా సమయంలో భోజనం, వసతి సదుపాయం కల్పిస్తామన్నారు. శిక్షణ పూర్తయిన తరువాత దుకాణాలు పెట్టుకోవడానికి ఆసక్తి గల మహిళలకు, యువతులకు యూనియన్ బ్యాంక్ ద్వారా రుణాలు ఇప్పిస్తామని స్పష్టం చేశారు. శిక్షణ పూర్తయిన తర్వాత డ్రైవింగ్ స్కూల్‌తో ఉపాధి పొందవచ్చని తెలిపారు. శిక్షణను క్రమం తప్పకుండా నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, భరోసా సెంటర్ సిబ్బంది, స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సిబ్బంది, బాధిత మహిళలు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న సీపీ అనురాధ



ఆందోళన వద్దు.. న్యాయం చేస్తాం

● పెద్దగొట్టిముక్ల భూనిర్వాసితులకు నర్సాపూర్ ఆర్డీవో హామీ

నర్సాపూర్, జూన్ 24 : సంగారెడ్డి కెనాల్ కోసం సేకరించే భూమికి నిబంధనల ప్రకారం పరిహారం అందించి న్యాయం చేస్తామని, ఆందోళన చెందొద్దు అని నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం నర్సాపూర్ రైతువేదికలో శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్ల గ్రామం భూనిర్వాసితులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో ఎకరాకు రూ.కోటి పలుకుతున్నదని, ప్రభుత్వం ఇచ్చేది చాలా తక్కువ అని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలకు అనుగుణంగా ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందని పేర్కొన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా ఇవ్వాలని కోరగా పలువురు రైతులు అభ్యంతరాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో శివ్వంపేట తహసీల్దార్ శ్రీనివాస్‌చారితో పాటు పలువురు పాల్గొన్నారు.

తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

● కాలనీ స్థలాన్ని కాపాడాలి

● ఎమ్మార్వో కార్యాలయం ఎదుట కొండెంగలకుంట బీసీ కాలనీవాసుల ధర్నా



చిన్నకోడూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కొండెంగలకుంట బీసీ కాలనీ వాసులు

చిన్నకోడూరు, జూన్ 24 : తమ కాలనీకి చెందిన 20 గుంటల భూమిని ఓ వ్యక్తి పేరు మీద మార్చేందుకు యత్నిస్తున్న తహసీల్దార్ జయలక్ష్మిపై చర్యలు తీసుకోవాలని సోమవారం చిన్నకోడూరు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట మైలారం అనుబంధ గ్రామమైన కొండెంగలకుంట బీసీ కాలనీవాసులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండెంగలకుంట గ్రామానికి చెందిన పుట్ట నర్సయ్య వద్ద 2 ఎకరాల 8 గుంటల భూమిని 17 ఏళ్ల క్రితం బీసీ కాలనీకి చెందిన పలువురు కొనుగోలు చేయగా, కొద్ది రోజుల తర్వాత రికార్డుల్లో బీసీ కాలనీ పేరు మీద నమోదైందన్నారు. ఆ భూమి నుంచి 20 గుంటల భూమిని కమ్మర్లపల్లి గ్రామానికి చెందిన గాజుల కిష్టయ్య పేరున మార్చేందుకు ఆరు నెలల కిందట తహసీల్దార్ జయలక్ష్మీ కలెక్టర్‌కు నివేదించిందని మండిపడ్డారు. ప్రస్తుతం ఆన్‌లైన్ రికార్డులో 2.08 ఎకరాల భూమికి బదులు 1.28 ఎకరాల భూమి మాత్రమే చూపిస్తుందన్నారు. ఈ విషయంపై తహసీల్దార్‌ను నిలదీయగా కలెక్టర్‌కు ఎలాంటి ప్రపోజల్ పంపలేదని, ఆ భూమి బీసీ కాలనీ పేరు మీద మార్చుతానని హామీ ఇచ్చిందన్నారు. పలుమార్లు తహసీల్దార్‌ను అడిగనప్పటికీ మార్చకపోవడంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి కాలనీవాసులకు న్యాయం చేయాలని కలెక్టర్ ఆదేశించినా విచారణ చేపట్టలేదన్నారు. ఆందోళన విషయం తెలుసుకున్న పోలీసులు తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని వారిని సముదాయించడంతో ధర్నా విరమించారు. తప్పుడు రిపోర్టులు ఇవ్వడంతో పాటు భూమిని వేరొకరి పేరిట ఎక్కించేందుకు యత్నించిన తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

జీవో 17ను రద్దు చేయాలి

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక డివిజన్ అధ్యక్షుడు నర్సింలు

జహీరాబాద్, జూన్ 24 : ఆసరా పింఛన్లకు ఆదాయ పరిమితి విధించే జీవో17ను తక్షణమే రద్దు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జహీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు నర్సింలు పేర్కొన్నారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేపట్టి, ఆర్డీవో రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆసరా పింఛన్ల మంజూరుకు ఆటంకం కలిగించే విధంగా జీవో17ను విడుదల చేసిందన్నారు. దీంతో దివ్యాంగులకు నష్టం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం జీవోను రద్దుచేయాలని ఆయన కోరారు. ఆసరా పెన్షన్ల కోసం చాలా మంది దివ్యాంగులు దరఖాస్తులు చేసుకున్నారని, వారందరికీ వెంటనే మంజూరు చేయాలని కోరారు. ప్రతీ నెల మొదటివారంలోనే దివ్యాంగులకు పింఛన్ అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు రాజ్‌కుమార్, రాజు, వాజీద్, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 27న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

తారకరామ 70 - కాచిగూడ (తెలుగు 3D)
శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ (3D తెలుగు)
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మల్లికార్జున 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

తెలుగు 2D
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | శివశక్తి 70 ఎంఎం - కాప్రా
రంగ 70ఎంఎం - జీడిమెట్ల | వైజయంతి 70 ఎ/సి - నాచారం
మూస 70 ఎ/సి - వనస్థలిపురం | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
మేఘా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | విజేత 70 ఎ/సి - బోరబండ
ముకుంద్ 70 - మేడ్చల్ | BR హైటెక్ - మాదాపూర్
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | సూపర్ 70 ఎ/సి - బాలానగర్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
ఆరాధన 70 ఎ/సి - తార్నాక | శ్రీకృష్ణ 70 ఎ/సి - అలియాబాద్
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
శ్రీసాయిపూజా 70 ఎ/సి - సూరారం | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ | వెంకటసాయి 70 ఎ/సి - కీసర
శ్రీరాములు ఎ/సి - మూసాపేట | శివరంజని 70 ఎంఎం - ఇస్నాపూర్
మహాలక్ష్మి 35 ఎ/సి - కొత్తపేట | ఎంటర్‌టేల్ సాయిరాం - పోచంపల్లి
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | రాఘవేంద్ర 70 ఎంఎం - జీడిమెట్ల
తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | వెంకటేశ్వర - గుమ్మడిదల
లెక్ట్ర సినిమాస్ ఎ/సి - చౌదరిగూడ

తెలుగు 3D
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ | రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | గోకుల్ 70 - ఆర్.సి.పురం
రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ | శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట | ఈశ్వర్ 70 - అత్తాపూర్
సెన్సేషన్ సప్తగిరి - ఖైరతాబాద్ | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి
జగదాంబ - ఘట్‌కేసర్ | సర్వశ్రీ 70 - అల్వాల్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ

హిందీ 3D
సెన్సేషన్ సప్తగిరి - ఖైరతాబాద్ | రామకృష్ణ 35 - ఆబిడ్స్ | సాయిరాజా - ముషీరాబాద్

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
సినీ ప్లానెట్ - కొంపల్లి | ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | అట్రియమ్ - గచ్చిబౌలి
ఏషియన్ రాధిక - కాప్రా | ఎస్.ఆర్. నోమ - మల్లాపూర్
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎంజెఆర్ సినిప్లెక్స్ - నార్సింగి | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
ఏషియన్ షహీన్ - చింతల్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి
జె.పి.సినిమాస్ - చందానగర్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ | ఎ.ఎస్.ఆర్. మాల్ - అత్తాపూర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | సుధా - శాలిబండ
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. మాల్ - కోకాపేట | సినీపోలిస్ - బాలానగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
నెక్సెస్ సత్య - కవాడిగూడ | సినిమాస్ - చందానగర్
ఆసియన్ మాల్ - కూకట్‌పల్లి | సినీటౌన్ - మియాపూర్
సెంట్రల్ మాల్ - పంజాగుట్ట | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | టివోలి - సికింద్రాబాద్
ఇనార్బిట్ మాల్ - మాదాపూర్ | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట | అపర్ణ సన్ - నల్లగండ్ల
ఐకాన్ - హైటెక్‌సిటీ | మరియు మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS RELEASE

ఈనెల 27న బ్రహ్మాండమైన విడుదల



వరంగల్ · నిజామాబాద్ · ఆదిలాబాద్ · ఖమ్మం · మహబూబ్‌నగర్ · మెదక్ · కరీంనగర్ · రంగారెడ్డి · నల్గొండ · రాయచూర్ జిల్లాల థియేటర్ల జాబితా
మరియు మీ అభిమాన థియేటర్లలో

BLOCKBUSTER SUPERHIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00, 2.15, 6.00, 9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15, 6.15
RUSHIKESHWAR FILM DISTRIBUTOR 9849076540

SWEET WONDERFUL LOVE STORY నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00, 6.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట
ఏషియన్ సత్యం - అమీర్‌పేట 10.45, 7.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00, 6.05
SUNCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

SUCCESSFUL FAMILY ENTERTAINMENT నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00, 2.00, 6.00, 9.00

FAMILY ENTERTAINMENT నేడే చూడండి



పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 11.00am
లక్ష్మీకళ సినిప్లెక్స్ - మూసాపేట్ 11.30am
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00, 2.00, 6.00, 9.00
శ్రీకృష్ణ 70 - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
PARAM JYOTHI FILMS 9848028739

విజయవంతమైన 2వ వారం



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి
కుమార్ 70ఎంఎం - కాచిగూడ | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ | రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ | సర్వశ్రీ 70 - అల్వాల్
జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్ | సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | BR హైటెక్ - మాదాపూర్
తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సూపర్ 70 ఎ/సి - బాలానగర్
మూస 70 ఎ/సి - వనస్థలిపురం | స్వప్న 70 - కాటేదాన్
రంగ 70ఎంఎం - జీడిమెట్ల | శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
ఈశ్వర్ 70 - అత్తాపూర్ | ముకుంద్ 70 - మేడ్చల్
శివశక్తి 70 - కాప్రా
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఆటా, పాట.. అంగన్‌వాడీ బాట


పెద్దచెల్మెడ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు కథలు చెబుతున్న అంగన్‌వాడీ టీచర్ రేణుక

- ఆకట్టుకునే అంశాలతో విద్యాబోధన
- కేంద్రాలకు ఆదరణ
- ఏటా పెరుగుతున్న చిన్నారులు

మునిపల్లి, జూన్ 24: బుడిబుడి అడుగులు వేసే చిన్నారులు ఆటలు ఆడుతూ.. పాటలు పాడుతూ.. అక్షరాలు నేర్చుకునేందుకు అంగన్‌వాడీ బాట పడుతున్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా బోధిస్తూ అంగన్‌వాడీ టీచర్లు వారెవ్వా.. అనిపించుకుంటున్నారు. వివిధ ఆట వస్తువులు, చార్టులను తయారు చేసి చిన్నారులకు శ్రద్ధతో విద్యనందిస్తున్నారు. మూడేళ్ల వయస్సు నుంచే చిన్నారులను మురిపిస్తూ.. నూతన విద్యకు శ్రీకారం చుడుతూ గుర్తింపు తెచ్చుకుంటున్నారు.

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల వ్యాప్తంగా మొత్తం 49 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా.. ఇందులో 6 అద్దె భవనాలు, 11 సొంత భవనాలు, 32 ప్రభుత్వ శాఖకు అనుసంధానంగా కొనసాగుతున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శైలజ తెలిపారు. 2022లో 620 మంది పిల్లలు, 2023లో 660 మంది ప్లిలలు ఉండగా.. ప్రస్తుతం 755 పిల్లల అంగన్‌వాడీ స్టెంటర్లలో సంఖ్య పెరిగింది. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించడం, తల్లిదండ్రులు సహకరించడంతోనే విజయవంతమవుతున్నామని శైలజ చెప్పారు.

గర్భిణులు, బాలింతలకు అవగాహన

గ్రామాల్లో గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం ఎలా తీసుకోవాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో సమావేశాలు ఏర్పాటుచేసి చెబుతున్నారు. పోషక విలువలున్న పౌష్టికాహారాన్ని అందిస్తూ తగు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. కాగా చిన్నారులకు ఎంత చెప్పినా వారు చెప్పిందే వేదం అన్న మాదిరిగా వ్యవహరిస్తుంటారు. కానీ వారికి అర్థమయ్యే రీతిలో ఆటలు, పాటలు, కథలు చెబుతూ కంటికి రెప్పలా కాపాడుకుంటూ విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు.



చిన్నచెల్మెడ అంగన్‌వాడీ సెంటర్

విద్యాబుద్ధులు నేర్పిస్తూ..



ఆట, పాటలు, కథలతో పాటు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నాం. ఇటు పిల్లలను కంటికి రెప్పలా చూసుకుంటూ.. అటు అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించేలా అవగాహన కల్పిస్తున్నాం. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ప్రతిరోజూ పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం.

- మీనాక్షి, అంగన్‌వాడీ టీచర్, చిన్నచెల్మెడ

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలి. వాటిలో చిరుధాన్యాలతో పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. రోజువారీగా పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యం పదిలంగా ఉంటుంది.

- రేణుక, అంగన్‌వాడీ టీచర్, పెద్దచెల్మెడ

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

గజ్వేల్, జూన్ 24: ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆదివారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. గజ్వేల్ పట్టణంలోని సంగుపల్లికి చెందిన కిచ్చుగారి రమేశ్(27) ఆర్థిక ఇబ్బందులు తాళలేక లేక శుక్రవారం రాత్రి క్రిమిసంహారక మందు తాగాడు. రాత్రైనా ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఫోన్‌చేయగా.. వ్యవసాయ పొలం వద్ద ఉన్నానన్నాడు. మాటలో తేడా రావడంతో అనుమానం వచ్చిన కుటుంబీకులు పొలం వద్దకెళ్లి చూసేసరికి రమేష్ అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే గజ్వేల్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ములుగు మండలం లక్ష్మక్కపల్లిలోని ఆర్వీఎం ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందాడు. మృతుడు రమేశ్‌కు భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. కాగా మృతుడి కుటుంబాన్ని మునిసిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీయోద్దీన్, కౌన్సిలర్లు కూరాకుల శ్రీనివాస్, బబ్బూరి రజితలు పరామర్శించారు. వారితో నాయకులు బీరయ్య, మల్లేశం, పోచయ్య, నర్సింహులు, వార్డుసభ్యులు ఉన్నారు.

కారు ఢీకొని పాదచారి మృతి


పెంట్యానాయక్ (ఫైల్)

కౌడిపల్లి, జూన్ 24: పీఎం కిసాన్ డబ్బులు డ్రా చేసేందుకు వచ్చిన రైతును రాంగ్‌రూట్‌లో వచ్చిన కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటన మండల కేంద్రమైన కౌడిపల్లిలో సోమవారం సాయంత్రం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ధర్మసాగర్ గేట్‌కు చెందిన లంబాడి పెంట్యానాయక్(48) అనే రైతు పీఎం కిసాన్ డబ్బుల కోసం వస్తున్నాడు. ఈ క్రమంలో వెనక నుంచి నర్సాపూర్ వైపు రాంగ్‌రూట్‌లో వస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. పెంట్యానాయక్ తలకు తీవ్రగాయం కావడంతో స్థానికులు నర్సాపూర్ ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నర్సాపూర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

తూప్రాన్ వద్ద రాజస్థాన్‌వాసి ఆత్మహత్య

తూప్రాన్, జూన్ 24: తూప్రాన్ పట్టణ పరిధి కరీంగూడ వద్ద రాజస్థాన్ వాసి సోమవారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌ఐ శివానందం తెలిపారు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన కాలురామ్(40) హైదరాబాద్‌లో నివాసముంటూ ప్యాకర్స్ అండ్ మూవర్స్‌లో పనిచేస్తున్నాడు. సోమవారం సాయంత్రం తూప్రాన్ పట్టణ శివారులోని కరీంగూడ వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అటుగా వెళ్లిన కొందరు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఆస్పత్రికి తరలించారు.

భూ వివాదంలో వ్యక్తిపై కత్తితో దాడి


చికిత్స పొందుతున్న శ్రీనివాస్‌రెడ్డి

శివ్వంపేట, జూన్ 24: భూ వివాదంలో వ్యక్తిపై కత్తితో దాడిచేసిన ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్ల గ్రామంలో సోమవారం చోటు చేసుకున్నది. మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల గ్రామంలో సర్వేనెంబర్ 70 సెకండ్ సీరియల్‌లో మధుసూదన్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, మామిడి నర్సారెడ్డి మధ్య కొంతకాలంగా భూవివాదం నెలకొన్నది. ఇటీవల కడీలు ధ్వంసం చేసిన ఘటనలో మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు మామిడి నర్సారెడ్డి, అతని తమ్ముడు సత్తిరెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సోమవారం రాత్రి పొలం దగ్గర మధుసూదన్‌రెడ్డిని మామిడి నర్సారెడ్డి బూతులు తిడుతుండగా.. మా బావను ఎందుకు తిడుతున్నావని గడ్డం శ్రీనివాస్‌రెడ్డి అడిగాడు. దీంతో సత్తిరెడ్డి, కర్రోళ్ల యాదగిరిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని పట్టుకోగా.. నర్సారెడ్డి కత్తితో పొత్తి కడుపులో పొడవడంతో శ్రీనివాస్‌రెడ్డికి తీవ్రగాయాలయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

ఐఐటీహెచ్‌లో నూతన విద్యావిధానంపై జాతీయ సదస్సు


ఐఐటీహెచ్ డైరెక్టర్ బీ.ఎస్.మూర్తికి జ్ఞాపికను అందజేస్తున్న సహార ఆర్గనైజేషన్ సభ్యులు

సంగారెడ్డి అర్బన్, జూన్ 24: కంది పరిధిలోని ఐఐటీహెచ్‌లో నూతన విద్యా విధానంపై సోమవారం జాతీయ సదస్సు నిర్వహించారు. రెండురోజుల పాటు ఈ సదస్సు కొనసాగనున్నది. తొలిరోజు నూతన విద్యా విధానంపై సదస్సును ఐఐటీహెచ్ డైరెక్టర్ బీ.ఎస్.మూర్తి, సహార ఆర్గనైజేషన్ డైరెక్టర్ మఠం శంకర్ కలిసి ప్రారంభించారు. అభ్యాసం, విభిన్న సూచనల కోసం యూనివర్సల్ డిజైన్స్‌పై సదస్సు నిర్వహించారు. సుమారు వందమందికి పైగా ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. నూతన విద్యావిధానంలో సహార ఆర్గనైజేషన్ ప్రయత్నాన్ని ఐఐటీహెచ్ డైరెక్టర్ బీ.ఎస్.మూర్తి అభినందించారు. కాగా సంగారెడ్డిలోని సహారా ఆర్గనైజేషన్ నుంచి దివ్యాంగ చిన్నారులు ఉచితంగా ఆరోగ్య, వైద్య సేవలు పొందవచ్చని ఆ సంస్థ డైరెక్టర్ మఠం శంకర్ తెలిపారు. అనంతరం ఐఐటీహెచ్ డైరెక్టర్ బీ.ఎస్.మూర్తికి సహార ఆర్గనైజేషన్ తరఫున జ్ఞాపికను అందజేశారు.

ప్రశాంతంగా టీజీపీఎస్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్షలు


పరీక్షలకు వెళ్తున్న అభ్యర్థులు

సిద్దిపేట అర్బన్, జూన్ 24: సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం టీజీపీఎస్సీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లుగా పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విపి.రాజు తెలిపారు. వందమంది పరీక్షలు రాయాల్సి ఉండగా 67 మంది హాజరయ్యారు. 33 మంది హాజరుకాలేదని ప్రిన్సిపాల్ తెలిపారు. పరీక్షల నిర్వహణలో అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్, డిప్యూటీ ఎమ్మార్వో కొమురవెల్లి వేణుగోపాలరావు, టీసీఎస్ ఆఫీసర్ సాయిలీల, పీఆర్‌వో రఘు, సిస్టం అడ్మిన్ మహ్మద్ షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

కత్తి దాడి కేసులో నిందితుడి అరెస్టు: మెదక్ ఎస్పీ

మెదక్ అర్బన్, జూన్ 24: గొడవలకు కారణమైన అందరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మెదక్ ఎస్పీ బాలస్వామి తెలిపారు. రెండువర్గాల మధ్య జరిగిన గొడవలో కత్తితో దాడిచేసిన నిందితుడు అబ్దుల్ అతీఖ్‌ను ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. అల్లర్లకు సంబంధించి అన్ని వీడియోలు ఉన్నాయని, వాటి ఆధారంగా నిందితులను గుర్తించామన్నారు. గొడవలపై సమగ్ర విచారణ జరుగుతుందన్నారు. కారణమైన ఎవరిని వదిలేదని ఆయన స్పష్టం చేశారు.


సంగారెడ్డి మండలం కల్పగూర్ సమీపంలోని మంజీరా బ్యారేజీని సందర్శించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి


మంజీరా అభయారణ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న కలెక్టర్

మంజీరా అభయారణ్య కేంద్రానికి అంతర్జాతీయ గుర్తింపు

- సంగారెడ్డి జిల్లాకు అరుదైన గౌరవం
- కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి రూరల్, జూన్ 24: మంజీరా అభయారణ్య కేంద్రానికి అంతర్జాతీయ గుర్తింపు దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సంగారెడ్డి మండలం కల్పగూర్ గ్రామ సమీపంలోని మంజీరా బ్యారేజీలో సోమవారం ఆమె సందర్శించి మాట్లాడారు. మంజీరా నుంచి సింగూర్ బ్యారేజీ వరకు మంజీరా రివర్‌లో మొత్తం 20 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం ఉందని, ఈ నీటి ప్రదేశంలో తొమ్మిది ద్వీపాలు ఉన్నాయన్నారు. అక్కడికి పడవ తప్ప ఇతర మార్గాల ద్వారా చేరుకోలేమన్నారు. అభయారణ్యం సరిహద్దు నుంచి వెయ్యి మీటర్ల వరకు ఎకోసెన్సిటివ్ జోన్ నోటిఫై చేశామని తెలిపారు. ఈ అభయారణ్యంలో సుమారు 300 రకాల పక్షులు తమ నివాసాలు కలిగి ఉన్నాయని, వాటిల్లో 112 కంటే ఎక్కువ జాతులు వలస వచ్చాయని తెలిపారు. జంతుజాలం కాకుండా 14 జాతుల ఉభయచరాలు, 57 జాతుల చేపలు, 32 రకాల సీతాకోక చిలుకలు, వివిధ రకాల వన్యప్రాణులు ఈ అయారణ్యంలో నివసిస్తాయని వివరించారు. ఇది రాంసర్ కింద మంజీరా వన్యప్రాణ సంరక్షణ కేంద్రాన్ని సిఫార్స్ చేయడం వల్ల సందర్శకుల తాకిడి పెరిగి, మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంజీరా బ్యారేజీకి అంతర్జాతీయ గుర్తింపు రావడం సంగారెడ్డి జిల్లాకు అరుదైన గౌరవమని కలెక్టర్ క్రాంతి అన్నారు. ఆమె వెంట వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవులపై పుకార్లను నమ్మకండి

- మంత్రి తుమ్మల భరోసా


మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో మాట్లాడుతున్న గజ్వేల్ నాయకులు

గజ్వేల్, జూన్ 24: పుకార్లను నమ్మవద్దని కాంగ్రెస్ నాయకులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు భరోసానిచ్చారు. తెలంగాణ సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, దామోదర రాజనర్సింహను టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు, టీపీసీసీ సెక్రెటరీ నాయిని యాదగిరి, పార్టీ మండలాధ్యక్షుడు మద్దూరి మల్లారెడ్డి, గోపాల్‌రావు ఆధ్వర్యంలో అసమ్మతి కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలోని నాలుగు మార్కెట్ కమిటీలు ఇంకా ఎవరికీ ఇవ్వలేదని, పార్టీ సీనియర్ నాయకులందరినీ సంప్రదించిన అనంతరమే మార్కెట్ కమిటీలను ప్రకటిస్తామన్నారు. సోషల్ మీడియా ప్రచారాలను నమ్మవద్దని, పార్టీ కోసం పనిచేసిన వారందరికీ పదవులు ఇస్తామని ప్రకటించారు. వారితో నాయకులు భానుప్రకాశ్, కొమ్ము విజయ్‌కుమార్, వెంకట్రాంరెడ్డి, కృపానందం, అనిల్‌రెడ్డి ఉన్నారు.


మంత్రి దామోదర్‌తో నాయకులు

చాప్టా.కె లో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన

నారాయణఖేడ్, జూన్ 24: ఖేడ్ మండలం చాప్టా.కె హనుమాన్ ఆలయంలో సోమవారం నవగ్రహ దేవతా మూర్తుల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా జడ్పీ ప్రణాళిక మండలి సంఘం మాజీ సభ్యుడు నగేష్‌షెట్కార్ పాల్గొని నవగ్రహాల దేవతామూర్తులకు జలాభిషేకాలు చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నారాయణరెడ్డి, ప్రశాంత్, దత్తురెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆలయ స్థల వివాదం ఘటనలో కేసు

వెల్దుర్తి, జూన్ 24: మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో ఆలయ స్థలం విషయంలో ఇరువర్గాలు గొడవపడ్డ ఘటనపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ నవతాగౌడ్ సోమవారం తెలిపారు. ఆరెగూడెం గ్రామానికి చెందిన కొడె మాధవి ప్రతాప్‌రెడ్డి వద్ద స్థలాన్ని కొనుగోలు చేసింది. అదే గ్రామానికి చెందిన గోవిందరెడ్డి మాధవి కొనుగోలు చేసిన స్థలంలో కొంతభాగం తనదంటూ ఇబ్బందులకు గురిచేశాడు. ఆదివారం ఈ విషయమై గోవిందరెడ్డి వెల్దుర్తి, ఆరెగూడెం గ్రామానికి చెందిన పలువురుతో కలిసి దాడి చేశారని మాధవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నవతాగౌడ్ తెలిపారు.

యాంటీ డ్రగ్ స్క్వాడ్ అధికారులమని.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి సైబర్ నేరగాళ్ల కుచ్చుటోపీ

- రూ.13.50 లక్షలు కాజేసిన వైనం
- సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో బాధితుడి ఫిర్యాదు

చేర్యాల, జూన్ 24 : సైబర్ నేరగాళ్లు ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బురిడీ కొట్టించి రూ.13.50 లక్షలను కాజేసిన ఘటన చేర్యాల మండలంలో సోమవారం వెలుగుచూసింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ముస్త్యాల గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి గుర్తుతెలియని నంబర్ నుంచి కాల్ రాగా.. తాము ముంబయి ఇంటెలిజెన్స్, నార్కోటిక్ యాంటీ డ్రగ్ స్క్వాడ్ అధికారులమని.. డ్రగ్స్, కొకైన్ పార్శిల్ కొరియర్ ద్వారా ఐర్లాండ్‌కు పంపిస్తున్న క్రమంలో తమకు పట్టుబడినందున విచారణ చేస్తున్నామని చెప్పారు. వారు అడిగిన సమాచారాన్ని అందించాడు. తాము చెప్పినట్లు చేస్తే కేసునుంచి ఉపశమనం పొందుతావని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించారు. కాసేపటికి అనుమానం కలిగి తన బ్యాంకు ఖాతాలను పరిశీలించే సరికి రూ.13.50 లక్షలు ఖాళీ అవడంతో కంగుతిన్నాడు. దీంతో 1930కి కాల్ చేయడంతో సుమారు రూ.3 లక్షలు ఫ్రీజ్ అయ్యాయి. ఈ విషయమై సోమవారం సిద్దిపేట సీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో విచారణ చేస్తున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి మూడు రోజుల జైలు

సంగారెడ్డి క్రైం, జూన్ 24: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి మూడురోజుల శిక్ష విధిస్తూ సంగారెడ్డి జిల్లా జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ షకీల్ అహ్మద్ సిద్దిఖీ సోమవారం తీర్పు చెప్పారు. పట్టణ సీఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద వాహనాలు తనిఖీ చేయగా పోతిరెడ్డిపల్లికి చెందిన మొహినోద్దీన్ మద్యం తాగి ఆటో నడుపుతూ పట్టుబడ్డాడన్నారు. ఆ వ్యక్తిని మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా మూడు రోజుల జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

28న మల్లన్న ఆలయ టెండర్ల నిర్వహణ

చేర్యాల, జూన్ 24: కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయం ఆధ్వర్యంలో ఈనెల 26న నిర్వహించ తలపెట్టిన సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలంపాటలను ఈనెల 28న చేపట్టనున్నట్లు ఈవో బాలాజీశర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మల్లన్న, ఎల్లమ్మ ఆలయాల ఆవరణలో కొబ్బరికాయల విక్రయం, భక్తులు మొక్కుబడులుగా సమర్పించిన వస్త్రాలు, పసుపు, తలనీలాలు సేకరణ, కూరగాయలు, పాలు, పెరుగు, పూల సరఫరాతో పాటు ఇతరత్రా అంశాలలో వేలంపాటలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయా విభాగాలకు సంబంధించి 70కిపైగా దరఖాస్తులు వచ్చాయని, ఈనెల 26న షెడ్యూల్స్ దాఖలు చేసిన అనంతరం 28న వేలంపాటలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉద్యోగుల గలాటపై దేవాదాయశాఖ కమిషనర్ ఆరా

- విచారణకు ఆదేశం
- ముగ్గురికి మెమోలు జారీచేసిన ఈవో బాలాజీశర్మ
- ఏఈవో, ప్లంబర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎలక్ట్రికల్ విభాగం ఏఈ
- ఇరువురిపై కేసు నమోదు

చేర్యాల, జూన్ 24: విధుల నిర్వహణలో ఒకరు చేసిన తప్పులను మరొకరు ఎత్తిచూపుకుంటూ కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ ఉద్యోగులు తగువులాడుకున్న విషయమై దేవాదాయశాఖ కమిషనర్ హన్మంతరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఉదోగ్యుల నిర్వాహకంపై ఉన్నతాధికారులను విచారణకు ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం. ఆలయ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ద్వితీయశ్రేణి అధికారి, ఉద్యోగులు బాహాబాహీకి దిగిన విషయం తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటనకు సంబంధించి ఈవో బాలాజీశర్మ సోమవారం ఏఈవో శ్రీనివాస్, ఎలక్ట్రికల్ విభాగం ఏఈ బి.అంజయ్య, ప్లంబర్ సార్ల విజయ్‌కు మెమోలను సంజాయిషీ ఇవ్వాలని మెమోలు జారీ చేశారు.

ఏఈవో, ప్లంబర్‌లపై కేసు

తాను మల్లన్న ఆలయ అంతర్గత విషయాలను లీక్ చేస్తున్నాన్న కారణంగా ఏఈవో గంగా శ్రీనివాస్, ప్లంబర్ విజయ్ చెంపలపై కొట్టడంతో పాటు అసభ్య పదజాలంతో దూషించారని, వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొంటూ ఎలక్ట్రీషియన్ బి.అంజయ్య సోమవారం కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఏఈవో, ప్లంబర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీను తెలిపారు. ఇదిలా ఉండగా సీసీ కెమెరాలు లేని ఈవో కార్యాలయ గదిలో జరిగిన ఈ గొడవకు సంబంధించి ఆధారాలు లేని నేపథ్యంలో ఉద్యోగులు ఎలాంటి సంజాయిషీ ఇస్తారని, పోలీసుల విచారణలో ఎలాంటి పరిమాణాలు చోటుచేసుకుంటాయో ఆసక్తికరంగా మారింది.

దొంగ సంతకాలే గొడవకు కారణమా?

మల్లన్న ఆలయంలో ద్వితీయశ్రేణి అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఎవరికి ఇష్టం వచ్చిన వేళల్లో వారు విధులకు హాజరవుతున్నారు. ఇటీవల పలువురు విధులకు హాజరుకాకున్నా రిజిష్టర్‌లో సంతకాలు చేసిన విషయాన్ని ఎలక్ట్రీషియన్ అంజయ్య సెల్‌ఫోన్‌లో ఫొటోలు తీసిన విషయంతో పాటు బిల్లులు నిలిపివేత కారణంగా ఏఈవో శ్రీనివాస్, ప్లంబర్ సార్ల విజయ్, ఎలక్ట్రీషియన్ ఏఈ అంజయ్య మధ్య వాగ్వాదం పెరిగి చెంపచెల్లుమనిపించుకోవడం వివాదాస్పదమైంది. కాగా పై ముగ్గురిపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయి. ఏఈవో శ్రీనివాస్ బాసర సరస్వతీ ఆలయంలో అవినీతికి పాల్పడి సస్పెన్షన్‌కు గురవడంతో పాటు మల్లన్న ఆలయంలో సక్రమంగా అందుబాటులో ఉండడన్న ఆరోపణలు ఉన్నాయి. ఏఈ అంజయ్య నకిలీ వయస్సు, విద్యార్హతతో ఉద్యోగం పొందాడని, ప్లంబర్ విజయ్ నీటి సరఫరా, విధులు సక్రమంగా నిర్వర్తించడన్న ఆరోపణలు ఉన్నాయి.

సంగారెడ్డి-జోగిపేట రైల్వే లైన్‌పై కదలిక

- మెదక్ ఎంపీ, దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జీఎం హామీ
- రైల్వే సాధన సమితి కన్వీనర్ గంగా జోగినాథ్‌గుప్తా

జోగిపేట, జూన్ 24: గతంలో ప్రతిపాదించిన వట్టి నాగులపల్లి-సంగారెడ్డి- జోగిపేట-మెదక్ రైల్వే లైన్‌తోపాటు, వట్టి నాగులపల్లి-సంగారెడ్డి- జోగిపేట మీదుగా ఆదిలాబాద్‌కు రైల్వే లైన్లను ఏర్పాటులో కదలిక ప్రారంభమైందని రైల్వే సాధన సమితి కన్వీనర్, జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగా జోగినాథ్‌గుప్తా అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ రైల్వే లైన్లను ఏర్పాటు చేయాలంటూ సోమవారం ఉదయం తాను బీజేపీ సీనియర్ నాయకులు రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే, అనంతరావు కులకర్ణిలతో కలిసి దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ ఏ.శ్రీధర్, మెదక్ ఎంపీ రఘునందన్‌రావును వేర్వేరుగా కలిశామన్నారు. వట్టి నాగులపల్లి-పటాన్‌చెరు-సంగారెడ్డి- జోగిపేటల మీదుగా మెదక్‌కు ఒక రైల్వే లైన్‌ను, వట్టి నాగులపల్లి- పటాన్‌చెరు-సంగారెడ్డి-జోగిపేట-నారాయణఖేడ్‌ల మీదుగా ఆదిలాబాద్ వరకు మరో రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయాలంటూ... 15 ఏళ్లుగా తాను ప్రతీ ఎంపీ, కేంద్ర, రాష్ట్ర మంత్రుల ద్వారా, స్వయంగా ఢిల్లీలోని రైల్వే బోర్డు కార్యాలయాలకు తిరుగుతూ, రైల్వే మంత్రులు, అధికారులకు పలుమార్లు విజ్ఞప్తులను సమర్పించానని ఎంపీ, దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జీఎంలకు వివరించానన్నారు. వారందరి సహకారంతో వట్టి నాగులపల్లి- సంగారెడ్డి-జోగిపేట-మెదక్ రైల్వే లైన్ కోసం సర్వే పనులకు నిధులు మంజూరై, మొదటి దఫా సర్వే పూర్తయిందని వివరించానని తెలిపారు. ఈ నేపథ్యంలో మరింత కృషిచేస్తే ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వే లైన్ కల సాకారమౌతుందని వారిని కోరానని పేర్కొన్నారు. దీంతో వారిద్దరూ సానుకూలంగా స్పందించారని చెప్పారు. మూడునెలల్లో ఈ రెండు రైల్వే లైన్ల కోసం చివరి సర్వేను పూర్తి చేయిస్తామని దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జనరల్ మేనేజర్ ఏ.శ్రీధర్, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు హామీనిచ్చారన్నారు.


దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జీఎం ఏ.శ్రీధర్‌కు రైల్వేలైన్ జీఎంకు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం



మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు రైల్వే లైన్ గురించి వివరిస్తున్న జోగినాథ్‌గుప్తా

పెండింగ్ బిల్లులను చెల్లించాలి

● సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

సిద్దిపేట అర్బన్, జూన్ 24: మధ్యాహ్న భోజన పథక కార్మికుల పెండింగ్ బిల్లులను చెల్లించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ.. ఆరు నెలల నుంచి కార్మికుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. బిల్లులు విడుదల కాకపోవడంతో వంటలు చేయడం ఇబ్బందిగా మారుతున్నదని పేర్కొన్నారు. కార్మికులకు పెంచిన వేతనాలు ఇవ్వకుండా బడ్జెట్ లేదని ప్రభుత్వం సాకులు చెబుతుందని విమర్శించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి శోభ, జిల్లా కమిటీ సభ్యులు బాల్ నరసయ్య, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్ లక్ష్మి, నాయకులు రాజమణి, స్వప్న, స్వరూప, లక్ష్మి, కనకవ్వ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మహాసముద్రం గండి ప్రాంత అభివృద్ధికి కృషి

● రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



మహాసముద్రం గండి చెరువును పరిశీలిస్తున్న మంత్రి

హుస్నాబాద్‌రూరల్, జూన్ 24: హుస్నాబాద్ మండలంలోని మహాసముద్రం గండిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలం ఉమ్మాపూర్ గుట్టల ప్రాంతంలోని మహాసముద్రం గండి ప్రాంతాన్ని కలెక్టర్ మనుచౌదరితో కలిసి సందర్శించారు. చుట్టూ ఎత్తైన గుట్టలు, వాటి మధ్య సెలఏటి ధారాలు, పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉన్న ఈ ప్రాంతాన్ని చూసేందుకు ఎంతోమంది పర్యాటకులు వస్తుంటారని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి పొన్నం ఈ ప్రాంతాన్ని అద్భుతమైన టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు టూరిజం శాఖ అధికారులను సంప్రదించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రకృతి సిద్ధంగా నిండే మహాసముద్రం చెరువును, మత్తడి ప్రాంతాన్ని, కాలువద్వారా నీరు బయటకు వెళ్లే ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రధానంగా ఇక్కడికి వచ్చే పర్యాటకులకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని, రహదారి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయించాలని, బైరాన్ చెరువులో నీరు నిలువ వుంటే హుస్నాబాద్ పట్టణంలోని బావుల్లో భూగర్భ జలాలు పెరుగుతాయని, చెరువులో ఎప్పటికి నీరు నిలువ ఉండే విధంగా గౌరవెల్లి ప్రాజెక్టు నీటిని మళ్లించాలని స్థానికులు మంత్రిని కోరారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలను వెంటనే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రకృతి ప్రదేశంలో కనిపించిన ఆరుద్ర పురుగును చేతిలో పట్టుకుని మంత్రి సంబురపడ్డారు. మంత్రి వెంట మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, బంక చందు, నాయకులు ఉన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన మరో లారీ

● టైర్ మార్చుతున్న డ్రైవర్ మృతి

కోహెడ, జూన్ 24: ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని శనిగరం రాజీవ్ రహదారిపై సోమవారం చోటుచేసుకున్నది. ఎస్ఐ సీహెచ్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. టీఎస్ 36 టి 4522 నెంబర్ లారీ సిమెంట్ లోడుతో దేవాపూర్ నుంచి చేగుంటకు వెళుతున్నది. మార్గమధ్యంలో మండలంలోని శనిగరం రాజీవ్ రహదారిపై లారీ టైరు పగలడంతో డ్రైవర్ విజయ్‌కుమార్(38) టైర్ మార్చడానికి కింది దిగాడు. టైర్ మార్చుతుండగా వెనుక నుంచి వచ్చిన మరొక లారీ ఏపీ 39 యూవి 5769 ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో టైర్ మార్చుతున్న విజయ్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య దాసరి విజయకుమారి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడిది లక్షెట్ పేట్ మండలం మోదల అని తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి



దుర్గేష్ (ఫైల్)

వర్గల్, జూన్ 24: కుటుంబకలహాలతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటనకు మండలంలోని అంబర్‌పేటలో సోమవారం చోటుచేసుకున్నది. గౌరారం ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అంబర్‌పేటకు చెందిన దండు దుర్గేష్ (34)కు భార్య పూర్ణిమ, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. దుర్గేష్ మేడ్చల్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 13వ తేదిన భార్య పూర్ణిమతో దుర్గేష్ గొడవపడి ఆమెపై చేయిచేసుకున్నాడు. దీంతో ఆమె పుట్టింటికి వెళ్లింది. దుర్గేష్ మానసిక క్షోభకు గురై ఈ నెల 14వ తేదిన పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన కుటుంబసభ్యులు ములుగు మండలం లక్ష్మక్కపల్లి ఆర్‌వీఎం ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడి తండ్రి చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఫిరాయింపు ఎమ్మెల్యేల దిష్టిబొమ్మ దహనం



ఎమ్మెల్యేల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బెజ్జంకి, జూన్ 24: బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొంది పార్టీ ఫిరాయించి కాంగ్రెస్‌లో చేరిన పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మను సోమవారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ తరపున గెలుపొంది పార్టీకి వెన్నుపోటు పొడిచి, మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేలకు రానున్న రోజుల్లో వారి నియోజకవర్గ ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో దేవయ్య, బాలనర్సు, బాబు, మోహన్, సుదర్శన్, తిరుపతి, శంకర్, మధు, బాబుమియా, నాగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీటీసీలను చిన్నచూపు చూడడం తగదు

● ఎంపీపీ ఉపాధ్యక్షుడు రాజు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాలమల్లేశం



నిరసన వ్యక్తం చేస్తున్న ఎంపీటీసీలు

మిరుదొడ్డి, జూన్ 24: మండల ప్రజాపరిషత్‌లో ఎంపీటీసీలకు ప్రొసీడింగ్ పత్రాలను అందిస్తామని చెప్పి, ఇవ్వకపోవడం మంచి పద్ధతికాదని మిరుదొడ్డి ఎంపీపీ ఉపాధ్యక్షుడు రాజు, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బాలమల్లేశం మండిపడ్డారు. సోమవారం మిరుదొడ్డి మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీటీసీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల పరిషత్‌లో ఉన్న నిధులను ఆయాగ్రామాల ఎంపీటీసీలకు నిధులను మంజూరీ చేసి ప్రొసీడింగ్ పత్రాలను అందిస్తామని ఎంపీపీ గజ్జెల సాయిలు సమాచారం అందించారని, ఉదయం నుంచి కార్యాలయంలో వేసిచూసినా సాయంత్రం వరకు రాకపోవడంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్తే మాటదాట వేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఎంపీటీసీలకు రావాల్సిన నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు నర్సింహులు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి దరఖాస్తులు

● ఎంపీడీవో రామ్మోహన్

మద్దూరు, జూన్ 24: వ్యక్తిగత మరుగుదొడ్లు లేని గృహ యాజమానులు స్థానిక గ్రామపంచాయతీలలో దరఖాస్తు చేసుకోవాలని సోమవారం ఎంపీడీవో ఎస్. రామ్మోహన్ తెలిపారు. ఈ విషయమై ఎంపీడీవో మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో మరుగుదొడ్ల నిర్మాణాలు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. బహిరంగ ప్రాంతాల్లో మలమూత్ర విసర్జనతో వచ్చే వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు మరుగుదొడ్లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఇందుకు స్వచ్ఛ భారత్ మిషన్(ఎస్‌బీఎం)ద్వారా రూ.12 వేలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు జాబ్‌కార్డు కలిగిన వారు తమ ఆధార్‌కార్డు, బ్యాంకు అకౌంట్ నకళ్లతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలు మండలానికి ఒకటి చొప్పున మంజూరయ్యాయన్నారు. దూళిమిట్ట, మద్దూరు మండల కేంద్రంలో నిర్మించుటకు స్థల పరిశీలన చేస్తున్నట్లు స్పష్టం చేశారు. మద్దూరు మండల కేంద్రంలో గతంలో బస్టాండ్ పక్కన ఈజీఎస్‌లో చేపట్టిన నిర్మాణం అసంపూర్తిగా ఉందన్నారు. మరో గ్రామంలో స్థల పరిశీలనకు యోచిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో రూ.5 నుంచి 10 లక్షలు ఖర్చు చేసేందుకు ఆదేశాలు రానున్నట్లు చెప్పారు. ఆయనవెంట ఈసీ పరుశురాములు ఉన్నారు.

రాజీనామాలు బీఆర్ఎస్‌కు కొత్తేం కాదు

● మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల సాయిరాం



సమావేశంలో మాట్లాడుతున్న పాల సాయిరాం

సిద్దిపేట టౌన్, జూన్24: పదవులను పట్టుకుని ఊగులాడడం, వాటి కోసం నానా తంటాలు పడడం కాంగ్రెస్‌కు అలవాటని, తెలంగాణ ఉద్యమకారులకు పదవులు కొత్తేం కాదని, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎన్నో సార్లు ఉద్యమం కోసం ఎమ్మెల్యే మంత్రి పదవిని గడ్డి పోచ లెక్క తీసిపారేసి పోరాటం చేశారని బీఆర్ఎస్ నాయకుడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల సాయిరాం పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో కౌన్సిలర్లు సుందర్, వడ్లకొండ సాయి, సద్ది నాగరాజు, ఎల్లంలతో కలిసి ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీకి మంత్రివర్గ నిర్ణయంతో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు పడే వరకు కాంగ్రెస్ మాట మీద ప్రజలకు నమ్మకం లేదని విమర్శించారు. కనీస అవగాహన లేకుండా కాంగ్రెస్ చోటమోటా నాయకులు హరీశ్‌రావును రాజీనామా చేయాలని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రెండు లక్షల రుణమాఫీతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, 13 హామీలను అమలు చేస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా అని హరీశ్‌రావు స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. రుణమాఫీకి ఎలాంటి షరతులు పెట్టొద్దని, రుణమాఫీ మీద వెంటనే విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మేనేజ్‌మెంట్ కోటాలో పీసీసీ, సీఎం అయ్యారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు రాయుడు, దరిపల్లి శ్రీనివాస్, రజనీకాంత్, బెల్లంకొండ వెంకట్, సాయిప్రేమ్, శ్యాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కొండపాక మార్కెట్ కమిటీ ఏర్పాటుకు మోక్షం!?

● చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి?

● 9 ఏళ్ల తర్వాత కమిటీ ఏర్పాటు



కొండపాక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం

కొండపాక, జూన్ 24: మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు దాదాపు ఖరారైంది. చైర్మన్‌గా ఉమ్మడి కొండపాక మండలం మేదనిపూర్‌కు చెందిన విరుపాక శ్రీనివాసరెడ్డి పేరు దాదాపుగా ఖరారైంది. కొండపాక మండలానికి వైస్ చైర్మన్‌తో పాటు ఏడుగురు డైరెక్టర్లు, కుకునూరుపల్లి మండలానికి ఐదుగురు డైరెక్టర్ల పేర్లను నిర్ణయిస్తూ, ప్రతిపాదనలను పంపించారు. వైస్ చైర్మన్‌కు పలువురు పోటీ పడుతుండడంతో ప్రతిపాదనలు పంపడం ఆలస్యమైంది. వైస్ చైర్మన్ ఎంపిక విషయంలో డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి కార్యకర్తలను సమన్వయం చేస్తున్నట్టు సమాచారం. కొండపాక మండలం మార్కెట్ కమిటీ ఏర్పాటు అయినప్పటి నుంచి పాలకవర్గం ఇప్పటివరకు కాలేదు. సుమారు తొమ్మిది సంవత్సరాలు గడిచినా కమిటీని ఏర్పాటు చేయకపోవడంతో పదవులు ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతో మంది చైర్మన్ పదవికి పోటీపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో నామినేటెడ్ పదవులు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించడంతో కమిటీ ఏర్పాటుకు మోక్షం లభించింది. కొండపాక మార్కెట్ కమిటీ కార్యాలయం నిర్మించడంతో పాటు సుమారు మూడు రూ.3 కోట్ల వ్యయంతో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదామును నిర్మించారు.

నేడు నీటి సరఫరాలో అంతరాయం

సిద్దిపేట టౌన్, జూన్ 24: పట్టణంలో మున్సిపల్ వార్డు నెంబర్ 17, 19, 20, 21, 36, 37 వార్డులలో నేడు నీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ కే. ప్రసన్నరాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ జిల్లా నుంచి లోయర్ మానేరు జలాశయం ద్వారా తాగునీరు సరఫరా చేసే 600 ఎంఎం డయా పైపులైన్, యాష్వాడ, ఇల్లంతకుంట గ్రామాల వద్ద లీకేజ్‌కు గురైనందున, అత్యవసరంగా మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. నీటి సరఫరాను ఈ నెల 26న బుధవారం పునరుద్ధరిస్తామని, కావున ఆయా వార్డు ప్రజలు నీటిని వృథా చేయకుండా వాడుకోవాలని కోరారు.

కౌన్సెలింగ్‌కు 178 మంది..

నంగునూరు, జూన్ 24: మండలంలోని రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మూడోరోజు పాలిసెట్ కౌన్సెలింగ్‌లో 178 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ తెలిపారు. బాలికలకు, బాలురకు వేరువేరుగా కౌంటర్ల ఏర్పాటు చేసి ధ్రువీకరణ పత్రాలు పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

కానిస్టేబుల్ సస్పెన్షన్

సిద్దిపేట క్రైం, జూన్ 24: సిద్దిపేట టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పి.రవీందర్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో సీపీ అనురాధ సోమవారం సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేశారు. కానిస్టేబుల్ రవీందర్ ఇసుక లారీలు, ట్రాక్టర్ల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపణలు రావడంతో విచారణ జరిపిన సీపీ సస్పెండ్ చేశారు.

మహిళలకు ఉచిత శిక్షణ

సిద్దిపేట అర్బన్, జూన్ 24: ప్రగతి ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటలోని నాసర్‌పురలో మహిళలకు బ్యూటీషన్ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షురాలు వడ్డేపల్లి స్వరూప రాణి తెలిపారు. కేవలం 30 రోజుల్లోనే కోర్సు పూర్తి చేసుకుని సర్టిఫికెట్స్ పొందవచ్చని తెలిపారు. ఆసక్తి గల మహిళలు ఈ నెల 28తేదీ లోగా ఆధార్‌కార్డు జిరాక్స్, రెండు పాస్‌పోర్టు సైజ్‌ఫోటోలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మహళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9885885262, 9491995033 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

మద్దూరు, జూన్ 24: విద్యుదాఘాతంతో ఎద్దు మృతిచెందింది. ఈ సంఘటన మండలంలోని లద్నూరులో సోమవారం చోటుచేసుకున్నది. బాధిత రైతు బేజాడి బాలమల్లు తెలిపిన వివరాల ప్రకారం.. వ్యవసాయ పొలం వద్ద పశువులను మేపుతుడగా ఎత్తు తక్కువగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వైర్ ఎద్దుకి తాకడంతో అక్కడికక్కడే మృతి చెందిందన్నారు. సుమారు రూ.80 వేలు విలువ చేసే ఎద్దు మృతి చెందిందని కన్నీటి పర్యంతమయ్యాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

కస్తూర్బా గాంధీ పాఠశాలలో వాచ్‌మెన్ పోస్టుకు దరఖాస్తు ..

ములుగు, జూన్ 24: మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వాచ్‌మెన్ పోస్ట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అరుణ కోరారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. పాఠశాలలో నైట్‌వాచ్‌మెన్ పోస్ట్ మహిళల కోసం ఖాళీగా ఉందని, ఏడో తరగతి పాసైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలి. ఈ నెల 29 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు.

ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది

● మిరుదొడ్డి ఎంపీపీ ఉపాధ్యక్షుడు రాజు

మిరుదొడ్డి, జూన్ 24: సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మిరుదొడ్డి ఎంపీపీ ఉపాధ్యక్షుడు పోలీస్‌రాజులు, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజులు ఆరోపించారు. అర్హులైన వారికి గృహజ్యోతి వర్తించడం లేదంటూ బాధితులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు మిరుదొడ్డి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం 200 వందల యూనిట్ల లోపు వినియోగం ఉన్నవారికి జీరో బిల్లుతోపాటు 500 వందలకే గ్యాస్ సబ్సీడీని ఇస్తామని చెప్పి అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, హైమ్మద్, రాధకృష్ణ, చిరంజీవి ఉన్నారు.

'బండి'ని కలిసిన నాయకులు

చేర్యాల, జూన్ 24: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ను చేర్యాల పట్టణానికి చెందిన బీజేపీ సిద్దిపేట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బూరుగు సురేశ్‌గౌడ్ ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోమవారం పార్లమెంటులో ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మంత్రి సంజయ్‌ను కలిసి కొమురవెల్లి మల్లన్న ప్రసాదంతో పాటు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన కాంగ్రెస్ వర్గల్ నాయకులు



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

వర్గల్, జూన్ 24: వర్గల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు అనిల్‌రెడ్డి నేతృత్వంలో మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్‌రెడ్డి, యూత్ నాయకులు రాచకొండ ప్రశాంత్, వెంకటేశ్, నందకుమార్, శ్రీకాంత్ ఉన్నారు.

'మిగులు పోస్టులను భర్తీచేయాలి'

చేర్యాల, జూన్ 24: బదిలీ, పదోన్నతులు పొంది బాధ్యతల్లో చేర కుండా మిగిలిన పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని టీఎస్ యూటీఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్ డిమాండ్ చేశారు. చేర్యాల పట్టణంలో సోమవారం జరిగిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పలువురు ఉపాధ్యాయులు పలు సబ్జెక్టుల్లో పదోన్నతులకు ఎంపికయ్యారని, కానీ వారు ఎంచుకున్న సబ్జెక్టులను మినహాయించి మిగతా సబ్జెక్టుల్లో వారిపేర్లు తొలగించి తరువాత, ఉన్న ఉపాధ్యాయులకు ఈ షెడ్యూల్‌లోనే పదోన్నతులు కల్పించాలని కోరారు.

వరినారు సకాలంలో పోసుకోవాలి

● వ్యవసాయ అధికారి నాగేందర్‌రెడ్డి



వరినారును పరిశీలిస్తున్న నాగేందర్‌రెడ్డి

మర్కుక్, జూన్ 24: వరిసాగు చేసే రైతులు వరినార్లు సకాలంలో పోసుకోవాలని మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్‌రెడ్డి సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం నారుమళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో రైతులు వానాకాలంలో నార్లు ఆలస్యంగా పోసుకుంటున్నారని, దీనిద్వారా పంట దిగుబడి తగ్గుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజనీకాంత్, రైతులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా బాల్‌రెడ్డి

హుస్నాబాద్, జూన్ 24: హుస్నాబాద్ పట్టణంలోని విజయ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సంఘం అధ్యక్షుడిగా కాయిత బాల్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం పాల ఉత్పత్తిదారుల సంఘంలో ఇద్దరు డైరెక్టర్ పదవులకు ఎన్నికలు జరుగగా గొర్ల సాంబరాజు, కంబం రవీందర్‌లు గెలుపొందారు. అనంతరం తొమ్మిది మంది డైరెక్టర్లు కలిసి అధ్యక్షుడిగా బాల్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

'భూములు ఇచ్చి నష్టపోయాం'



నర్సారెడ్డితో తునికిబొల్లారం గ్రామస్థులు

ములుగు, జూన్ 24: కొండపోచమ్మ నిర్వాసితుల ఇళ్ల నిర్మాణం కోసం తునికిబొల్లారం పరిధిలోని భూములను ఇచ్చి నష్టపోయామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తునికిబొల్లారం గ్రామస్థులు డీసీసీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిని కలిసి హైదరాబాద్‌లో దేవాదాయశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండ సురేఖను కలవడానికి వెళ్లారు. మంత్రి అందుబాటులో లేకపోవడంతో వెనుదిరిగారు. ఆయన వెంట ఎంపీపీ ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోచిరెడ్డి, ఏకాంబరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నరసింహారెడ్డి ఉన్నారు.

ప్రమాదబీమా అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న దరిపల్లి చంద్రం

సిద్దిపేట టౌన్, జూన్24: భవన నిర్మాణ సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన, గాయపడిన కార్మికులకు రూ. 10 లక్షల ప్రమాద బీమా పాలసీనీ పెంచి, సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే అమలుచేయాలని భవన నిర్మాణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం కోరారు. సోమవారం సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులు ప్రమాదవశాత్తు గాయపడితే తక్షణ సహాయం కింద రూ. 5 లక్షలతోపాటు, వారు కోలుకునే వరకు నెలకు రూ. 5 వేల సహాయమందించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం భవన కార్మికుల కోసం రూ. 10 లక్షల ప్రమాద బీమా వర్తింప చేసిందని తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఆకుల ప్రశాంత్, సుతారి సంఘం అధ్యక్షుడు తోట్ల నర్సింహులు, సెంట్రింగ్ అధ్యక్షుడు కోటగిరి పరుశరాములు, సుతారి సంఘం కోశాధికారి తోట్ల కిషన్, కార్యదర్శి దరిపల్లి ఎల్లయ్య, తలారి ఎల్లం, సుతారి రంగం, ఉల్లిగడ్డల పెద్దరంగయ్య పాల్గొన్నారు.

బీజేపీ ఎస్సీ మోర్చా మండల కమిటీ ఎన్నిక

కుకునూరుపల్లి, జూన్ 24: బీజేపీ కుకునూరుపల్లి మండల ఎస్సీ మోర్చా కమిటీని సోమవారం మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి ప్రకటించారు. అధ్యక్షుడిగా ఏలేశ్వరం నాగరాజు, ఉపాధ్యక్షులుగా మాసపాక కనకయ్య, ఏలేశ్వరం మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా మహేందర్, మాసపాక నవీన్‌ను ప్రకటించారు.

గ్యారంటీల అమలుపై శ్రద్ధ చూపాలి

● ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, జూన్ 24: కాంగ్రెస్ నాయకులు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన ఆరు గ్యారంటీల అమలుపై శ్రద్ధ చూపాలని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి సూచించారు. గజ్వేల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలు, 13 హామీలు, రుణమాఫీ చెప్పిన తేదీలోపే అమలు చేయాలన్నారు.

ఆగస్టు 15వ తేదీలోగా రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణామాఫీ చేసి, ఆరు గ్యారంటీల్లో భాగంగా 13 హామీలను అమలు చేసి కాంగ్రెస్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని గజ్వేల్ ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. గజ్వేల్‌లో సోమవారం ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేసిన సవాలుకు హరీశ్‌రావు సిద్ధంగా ఉన్నారని, హామీలను తూచా తప్పకుండా అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.

పేదింటి యువతి చదువుకు భరోసా

చేర్యాల, జూన్ 24: బీదకుటుంబ యువతి ఉన్నత చదువు కోసం ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆర్థికసహాయం అందింపచేశాడు. చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లికి చెందిన స్వామి-లక్ష్మి దంపతులది నిరుపేద కుటుంబం. సుమారు రెండు సంవత్సరాల క్రితం స్వామి చనిపోయాడు. కూతురు ఐశ్వర్య జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుకుంటున్నది. కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని పోతిరెడ్డిపల్లి హెచ్.ఎం.కిష్టయ్య చేర్యాలకు చెందిన సంఘ సేవకుడు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు అందె విజయ్‌కుమార్‌కు తెలిపాడు. దీంతో ఆయన చొరవ వహించి హైదరాబాదుకు చెందిన తన మిత్రులు మంద భాస్కర్‌రెడ్డి-స్నేహలకు విన్నవించడంతో వారు స్పందించి ఐశ్వర్య చదువు బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుత విద్యాసంవత్సరానికి సంబంధించి రూ.35వేలు నగదు అందజేశారు. అందె విజయ్‌కుమార్‌ను స్థానికులు అభినందించారు.

ఎమ్మెల్యే 'పల్లా'కు ఘన స్వాగతం

చేర్యాల, జూన్ 24: అమెరికా పర్యటన ముగించుకుని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సోమవారం రావడంతో చేర్యాల, కొమురవెల్లి మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు హైదరాబాదులో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముస్త్యాల బాలనర్సయ్య, శివగారి అంజయ్య, వడ్లకొండ శ్రీనివాస్, గదరాజు చందు, రాళ్లబండి చందు, బండమీది కరుణాకర్ తదితరులు పుష్పగుచ్ఛం అందించారు.

నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు

బెజ్జంకి, జూన్ 24: బెజ్జంకి మండల కేంద్రం, బెజ్జంకి క్రాసింగ్‌లో సోమవారం సాయంత్రం పోలీసులు నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మత్తు పదార్థాల నివారణకై ప్రత్యేకంగా శిక్షణ పొందిన పోలీసు జాగిలాలతో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

● జడ్పీ చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ

సిద్దిపేట అగ్రికల్చర్, జూన్ 24: మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరును అందించాలని, పాఠశాలలకు, అంగన్‌వాడీలకు ప్రభుత్వ రంగ సంస్థలకు ఎలాంటి అంతరాయం లేకుండా నీటిని అందించాలని, అందుకోసం తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను జడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణశర్మ ఆదేశించారు. జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలు సోమవారం జడ్పీ కార్యాలయంలో ఆమె అధ్యక్షతన ఆర్థిక, ప్రణాళికలు, స్త్రీ శిశు సంక్షేమ, సాంఘిక సంక్షేమం అంశాలపై నిర్వహించారు. జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఉన్నటువంటి ఖాళీలను ఎంపిక చేసి భర్తీ చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న అన్ని సోషల్ వెల్ఫేర్ స్కూళ్లల్లో కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించి, పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆమె సంబంధిత అధికారులకు ఆదేశించారు. అందరి భాగస్వామ్యంతోనే జిల్లాను ముందువరుసలో నిలబెట్టామని, ఇకముందు కూడా మరింత ఉత్సాహంతో ప్రజలను సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు రణం జ్యోతి శ్రీనివాస్, కనగండ్ల కవిత తిరుపతి, కడతల రవీందర్‌రెడ్డి భూక్య మంగ కోఆప్షన్ మెంబర్ సయ్యద్ రహీముద్దీన్, జడ్పీ సీఈవో రమేష్ ,జిల్లా స్థాయీ సంఘ సభ్యులు, ఉన్నత అధికారులు, జడ్పీ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'షరతులు లేకుండా రుణాలు మాఫీ చేయండి'




వేం నరేందర్‌రెడ్డితో మాట్లాడుతున్న నర్సారెడ్డి, భూనిర్వాసితులు

గజ్వేల్, జూన్ 24: భూనిర్వాసితుల పంట రుణాలను ఎలాంటి షరతులు లేకుండా పూర్తిగా మాఫీ చేయాలని డీసీసీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కోరారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ భూనిర్వాసితులతో కలసి సోమవారం వేం నరేందర్‌రెడ్డిని కలిసి పంట రుణాలను సంబంధించిన సమస్యను వివరించారు. గత ప్రభుత్వం తమ భూములను తీసుకున్న సమయంలో (2015-16) బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పి చేయకుండా వదిలేసిందన్నారు. దీంతో బ్యాంకర్లు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తమ కష్టాలను గుర్తించి, ఎలాంటి షరతులు లేకుండా ప్రత్యేక జీవో ద్వారా పంట రుణాలను మాఫీ చేయాలని కోరారు. ప్రభుత్వం రూ.2లక్షలు రుణమాఫీ చేస్తున్న దరిమిలా తమ రుణాలను పూర్తిగా మాఫీ చేసి, తమపై భారాన్ని తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా వేం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

● గజ్వేల్ సీడీపీవో సరిత



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సీడీపీవో సరిత

గజ్వేల్, జూన్ 24: నూతన జాతీయ విద్యా విధానంలో పొందుపరిచిన అంశాలపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ సీడీపీవో సరిత సూచించారు. గజ్వేల్ పట్టణంలోని ఐటీసీలో ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లల సమగ్ర అభివృద్ధికి అనుగుణంగా రూపొందించిన పాఠ్య ప్రణాళికపై పట్టు సాధించాలన్నారు. ప్రాజెక్టు పరిధిలో 274 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, 35 కేంద్రాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మిగతా 239మంది ఉపాధ్యాయులకు ఆరు బ్యాచులుగా విభజించి శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను పూర్తిస్థాయిలో పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా మారుస్తున్నామని నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యను అందించనున్నట్లు తెలిపారు. వారితో అన్ని మండలాల సూపర్‌వైజర్లు, పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్లు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.